తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం 12 మార్చి 2024 | పేజీలు : 08
Follow :

**హైదరాబాద్, మార్చి 11 (జనంసాక్షి) :**
ప్రపంచ నగరాలతో పోటీ పడుతున్న సిటీల్లో మన భాగ్యనగరం ఒకటిగా ఇన్నాళ్లు చెబుతూ ఉండేవారు. కానీ ఇప్పుడు సీన్ మారింది. అన్ని రంగాల్లో భాగ్యనగరం విశ్వనగరంగా మారిపోతుంది. హైదరాబాద్ ఇప్పుడు అందరికి ఇష్టమైన ప్రాంతంగా నిలుస్తోంది. కొత్త ఐటీ కంపెనీలకు కేరాఫ్ అ డ్రస్ గా మారుతోంది. ఇతర రంగాల్లోనూ తనదైన ము ద్రను వేస్తోంది. ప్రధానంగా ఐటీ రంగంతో పాటు ఫార్మా, హాస్పిటాలిటీ, విద్య, వైద్య రంగాల్లో దూసుకు పోతూ ప్రపంచ పటంలో భాగ్యనగరం ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది.

## మన భాగ్యనగరం
# విశ్వనగరం






2

### ఐటీ అడ్డాగా నగరం
ఐటీ రంగంలో హైదరాబాద్ నగరం ప్రపంచతో నేడు పోటీ పడుతోంది. ప్రపంచ ఐటీ దిగ్గజాలైన మైక్రో సాఫ్ట్, గూగుల్, ఫేస్‌బుక్, ఐబీఎం, ఒరాకిల్, ఇన్ఫోసిస్, టీసీఎస్ తదితర కంపెనీలు హైదరాబాద్‌ను అతి ముఖ్యమైన వ్యాపార కేంద్రంగా భావిస్తున్నాయి. వీటికి తోడు అనేక కొత్త కంపెనీలు భారతదేశంలో ఐటీ కార్య కలాపాల కోసం హైదరాబాద్‌ను తమ కేంద్ర స్థానంగా ఎంచుకుంటున్నాయి. దేశంలోని ఇతర మెట్రో నగరా లను తల దన్నుతూ ఐటీ ఎగుమతుల్లో రికార్డులు నెలకొల్పుతోంది. 2020-21లో ఐటీ ఎగుమతులు 1.45 లక్షల కోట్లు కాగా, 2021-22లో దాదాపు 1.65 కోట్లకు చేరింది. దేశ ఐటీ రాజధాని అని చెప్పుకుంటున్న బెం గుళూరు 2021 ఏడాదిలో 1.40 లక్షల ఉద్యోగాలను కల్పిస్తే హైదరాబాద్ మాత్రం 1.50 లక్షల ఉద్యోగాలను కల్పించింది. ఇదే దూకుడును కొనసాగిస్తూ 2026 నాటి కల్లా 3 లక్షల కోట్ల ఎగుమ తులు, 10 లక్షల మందికి ఉద్యోగాలను కల్పించే లక్ష్యంగా ముందుకు వెలుతోంది.

### ఫార్మా ఉత్పత్తుల్లో 50 శాతం ఇక్కడే..
భారత దేశంలో ఉత్పత్తి అయ్యే ఔషదాల్లో 50 శాతం హైదరాబాద్ నుంచే తయారవుతున్నాయి. అర బిందో, క్యాడిల్లా, దివి, సిప్లా, లుపిన్, డాక్టర్ రెడ్డీస్ మొ దలగు 800కు పైగా కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఉత్పత్తి యూనిట్లు ఉన్న మెజార్టీ కంపెనీలకు అమెరికా ఎఫ్‌డీఏ గుర్తింపు ఉంది. ఇక్కడ తయారయ్యే ఔషదాలు అమెరికా, యూరప్, ఆఫ్రికా తదితర దేశాలకు ఎగుమ తి అవుతున్నాయి. ఫార్మా రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 18 వేల ఎకరాల్లో రూ.64 వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఫార్మాసిటీ పూర్తయితే ప్రపంచ ఔషధ రంగంలో ఐకాన్‌గా వెలుగొందనుంది. ఏటా దాదాపు 60 వేల కోట్ల ఎగుమతులు, 5లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ఈ ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తున్నారు.



## ఎన్నికల బాండ్ల వివరాలు
# బహిర్గతం చేయాలి

- సిపిఎం నాయకులు కోమటి రవి
- ఎస్ బి ఐ బ్యాంక్ ముందు సీపీఎం ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 11 (జనంసాక్షి) :**
ఎన్నికల బాండ్ల వివరాలు తక్షణ బహిర్గతం చేయాలని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు కోమటి రవి డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో ఎస్ బి ఐ బ్యాంక్ ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కాప్రా సర్కిల్ ఈసీఐఎల్ లోని ఎస్ బి ఐ బ్రాంచ్ వద్ద సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలను కోరుతూ ధర్నా నిర్వహించిన ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమన్నారు. గత నాలుగేళ్ళలో అమ్మిన బాండ్లు, వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని బహిర్గతం చేయాలన్నారు. ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ వివరాలను అందించాలనీ, ఈసీ ఆ వివరాలను మార్చి 13లోగా బహిర్గతపరచాలని మిగితా 2లో

## సామాజిక సేవా బాధ్యతగా భావించాలి
### ముస్లిం వెల్ఫేర్ సేవలు అభినందనీయం
### జడ్పి చైర్ పర్సన్న పట్నం సునీతారెడ్డి

2




## చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం
# కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

- చేవెళ్ల పార్లమెంట్ లో కాంగ్రెస్ అఖండ విజయం తథ్యం
- చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్



**చేవెళ్ల,మార్చి 11 (జనంసాక్షి) :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గమ్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తథ్యమని చేవెళ్ల అసెంబ్లీ ఇంఛార్జి భీమ్ భరత్ అన్నారు. సోమవారం నాడు చేవెళ్ల లోని కేజీఅర్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ మిగితా 2లో

## ప్రజావాణి వినతులకు
# పరిష్కారమేది...?

- సీపీఐ నాయకులు ఉమా మహేష్ నిలదీత
- అసంతృప్తితో వినతి పత్రాల దగ్ధం
- వినతిపత్రాలు సమర్పించినా, ఎటువంటి చర్యలు లేవు




2

# ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలి




సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ విఫలమైందని విమర్శించారు. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్‌బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసిందన్నారు. ఆ వివరాలను వెల్లడించడానికి బదులు ఎస్‌బిఐ, గడువు ముగుస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని, కోర్టును ఆశ్రయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడిరచకుండా వుండేందుకు, పన్నాగం పన్నినట్టు స్పష్టమవుతోందని ఆరోపించారు. ఎస్ బి ఐ కార్యకలాపాలన్నింటినీ డిజిటల్ లేజ్ చేసిందని, ఏ వివరాలు కావాలన్న ఒక్క రోజులో ఇవ్వవచ్చుని, కాని ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్ది రోజుల్లో పొందుపరిచి ఇవ్వలేక పోయిందంటే నమ్మశక్యంగా లేదన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఒత్తిళ్ళ కారణంగానే ఎస్‌బిఐ తాత్సారం, జాప్యం చేస్తుందని చేస్తుందని ఆరోపించారు. మోడి ప్రభుత్వం నిష్పక్షపాతంగా ప్రజలపక్షాన పనిచేసేదే అయితే, ఎందుకు బయటపెట్టలేకపోతోందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్‌బిఐ అందచేసేలా సుప్రీం కోర్టు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ కమిటీ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాస్, సీనియర్ నాయకులు యాదగిరి రావు, ప్రసాద్ బాబు, శ్రీమన్నారాయణ, పార్టీ కార్యాలయం కార్యదర్శి శ్రీనివాసు జయరాజు, ప్రసాద్ బాబు,జి.వి.రావు, గౌసియా పాల్గొన్నారు.



## ఎస్ బి ఐ బీజేపీ జేబు సంస్థనా ?

### ఘట్ కేసర్ లో సీపీఎం నిరసన ధర్నా

**ఘట్కేసర్‌లో..... ఉప్పల్...:** ఎన్నికల బాండ్ల వివరాలు తక్షణమే వెల్లడించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఘట్ కేసర్, ఉప్పల్ మండల కమిటీ ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల యాదయ్య, మండల పార్టీ కార్యదర్శి ఎన్ సబిత మాట్లాడుతూ.. ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్బిఐ పాటించాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి, ఎన్నికలు అయ్యేదాకా ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించకుండా, కప్పి పెట్టడడం సరై%శీ%ది కాదన్నారు. ఎస్బిఐకి ఇచ్చిన గడువులోపు వివరాలను వెల్లడించడానికి బదులు, మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించడం, బీజేపీ నేతలను ఎన్నికల వరకు రక్షించే కుట్ర చేస్తున్నారని సిపిఎం నేతలు విమర్శించారు. తక్షణమే ఎలాక్టోరల్ బాండ్ల వివరాలు దేశ ప్రజల ముందు ఉంచాలని, బీజేపీ దొంగ నాటకాలను ప్రజలు గమనించి, రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చంద్రమోహన్, నాగమణి, ఇనాయత్ ఖాన్, సునీత దేవి, అనసూర్య, శ్రీనివాస్, బిక్షపతి, స్వప్న, బిందు,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



రెడ్డి మరియు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ముఖ్య అతథులుగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా చైర్ పర్సన్ సునీతమహేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి కార్యకర్త కష్టపడుతూ, ఐక్యమత్యంతో పార్టీ కై పని చేద్దామని, పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడతూ....పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న సమయంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. ఐక్యమత్యంతో కలిసిపనిచేద్దాం అని తెలిపారు. పార్టీ నాయకులు కోరుకుంటేనే పార్టీ మారాను అన్నారు. సీఎం ఇంచార్జి గా ఉన్న చేవెళ్ల స్థానాన్ని గెలిపించి సీఎం గిఫ్ట్ గా ఇద్దామన్నారు. ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి 20కోట్లు మంజూరు తెలిపారు. చేవెళ్లలో బిజెపి లెనేలేదని, కాంగ్రెస్ పార్టీపై బిజెపి అసత్య ప్రచారాలు చేస్తుందని, త్వరలోనే ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. చేవెళ్ల గడ్డకు వైఎస్ నుంచి రేవంత్ రెడ్డి వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లకు ప్రాధాన్యత ఇస్తుందిఅన్నారు. ఓటమి ఎరుగని ఉక్కు మహిళా సునీత మహేందర్ రెడ్డి అన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి తెలంగాణ ఇచ్చేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఉంది బిఆర్ఎస్ పార్టీ ఎక్కడుందన్నారు. బీజాపూర్ జాతీయ రహదారి రోడ్ విస్తరణ పనులు తొందరలోనే ప్రారంభిస్తామన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేసి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. నియోజకవర్గం నుంచి 3,500 ఇండ్లు మంజూరు అయ్యాయని నిరుద్యోగులు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ ముఖ్య కార్య కర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన భీమ్ భరత్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ...ఇప్పటికే ప్రజలు దేశ వ్యాప్తంగా గత పదేళ్లలో బీజేపీ దోపిడీ పాలన తో విసిగి పోయారని, ఆ క్రమంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ని చేవెళ్ల తో పాటు దేశ వ్యాప్తంగా భారీ ఆధిక్యత తో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తప్పుడు వాగ్దానాలతో, ప్రజల ఆస్తులను భారీగా కార్పొరేట్లు కు దోచిపెట్టిన విషయాన్ని ప్రజలు గమనిచారని తెలిపారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని స్థితి లో ఇటు రాష్ట్రం లో బిఆర్ఎస్ దేశం లో బీజేపీ లు ఉన్నాయని తెలిపారు. అదే క్రమం లో గడచిన మూడు నెలల్లో నే కాంగ్రెస్ ఇచ్చిన హామీల నేరవెర్పుకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్న విష యాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని భీమ్ భరత్ అన్నారు. ఇక బీజేపీ విష యానికి వస్తే దేశాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించి చివరికి చేసిన అభివృద్ధి చెప్పుకోలేక మతం పేరుతో ఓట్లు అడుక్కునే నీచ స్థాయికి దిగా జారడం శోచనీయం అన్నారు. కనుక ఈ విషయాలను కార్యకర్తలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి, ప్రతి ఓటును అభివృద్ధి చేసే కాంగ్రెస్ కు చేరేలా కష్టపడి పనిచేయాలని కోరారు. కష్టించి పనిచేసే ప్రతి కార్య కర్త వెనుక తాను అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్గారీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, టీపీసీసీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, టీపీసీసి మెంబర్ షాబాద్ దర్శన్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, డిసిసి మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, పిఏసీస్ చైర్మన్ లు దేవర వెంకట రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ళ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, చేవెళ్ళ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షులు తమ్మలి మాణయ్య, శంకర్పల్లీ మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, నవాబు పేట మండల అధ్యక్షుడు వెంకటయ్య, షాబద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, చేవెళ్ళ మహిళా మండల అధ్యక్షురాలు అశ్విని, రామ్ రెడ్డి, వెంకట రెడ్డి, బద్రప్పన్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వనం లక్ష్మీ కాంత్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాల్గారి మల్లా రెడ్డి, మరియు చేవెళ్ళ అసెంబ్లీ నియోజక వర్గ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు నియోజక వర్గ అన్ని గ్రామాల సర్పంచ్లు ,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు జెడ్పీటీసీలు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులకు పరిస్కారమేది...?




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 11 (జనంసాక్షి)** ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని, సీపీఐ గత రెండు ఏళ్లుగా పోరాటం చెస్తూ, ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా, ఎటువంటి చర్యలు తీసుకోక పోవటం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ వినతి పత్రాలను దగ్ధం చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు సిపిఐ నాయకులు ఉమా మహేష్, హరినాథ్ లు మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నియోజకవర్గ పరిధిలోని వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాకు గురవుతున్నాయని, 2002 నుండి వినతిపత్రాలను సమర్పిస్తున్నా, వందలాది మంది ప్రజలతో ధర్నాలు చేస్తున్నా, ఫలితం లేకుండా పోతోందని, ఆవేదన చెందుతూ వినతి పత్రాలను దగ్ధం చేస్తున్నామని చెప్పారు. వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి, రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి స్వయంగా మూడు వేలు అక్రమ నిర్మాణాలను గుర్తించి, వెంటనే కూల్చివేయ్యాల్సిందిగా ఆదేశాలు జారీ చేసి,ఎనిమిది నెలలు కావస్తున్నా, అధికారులు పట్టించుకోకపోవడం వల్లన, కబ్జాలు మరింత పెరుగుతున్నాయి అన్నారు. కాంగ్రెస్ హయాంలోనైనా చర్యలు తీసుకుంటారని ఆశిస్తే, అది కూడా నిరాశనే మిగిల్చిందన్నారు. ఇప్పటికైనా ఈ నిరసన ద్వారానైనా కండ్లు తెరిచి, కబ్జాలను అరికట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, ప్రవీణ్, సహదేవ్ రెడ్డి, మండల నాయకులు ఇమామ్, నర్సింహారెడ్డి, ప్రభాకర్, సామెల్, ఆశప్ప, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా బాధ్యతగా భావించాలి




తాండూరు మార్చి 11(జనంసాక్షి) సామాజిక సేవాదృక్పథం కలిగిఉండాలని జడ్పి చైర్ పర్సన్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీతారెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని వైట్ ప్యాలెస్ లో జిల్లా ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్లను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్న పట్నం సునీతారెడ్డి మాట్లాడుతూ ముస్లిం వెల్ఫేర్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ పటేల్ చేస్తున్న సేవలని కొనియాడారు. పేదలకు ఆర్థికచేకూర్పు ఇచ్చే ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయడం ఆదర్శనీయమన్నారు. మరో వైపు ప్రభుత్వం కూడా బాధ్యతాయుతంగా, పేదరిక నిర్మూలన దిశగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతిగా మహిళల పేర్లమీద పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా చేశారని అన్నారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహార్ రెడ్డి మాట్లాడుతూ సేవాకార్యక్రమలు చేయడం గొప్ప మంసుంటేనే చేస్తారన్నారు. రాబోయే రోజుల్లో బీఎమ్మార్ ట్రస్ట్ ద్వారా కూడా సేవకార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, విరాల దాత ముజీబ్ ఖాన్, కౌన్సిలర్లు నీరజారెడ్డి, ప్రవీణ్ గౌడ్, రవిరాజ, డాక్టర్ సంపత్ కుమార్, నాయకులు రవిగౌడ్, రావూఫ్, అబీబ్ లాల, వడ్డే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మన భాగ్యనగరం విశ్వనగరం

### హాస్పిటాలిటికి కేరాఫ్ అడ్రస్

హైదరాబాద్ నగరం ఆతిథ్యానికి మారు పేరు. ఇంగ్లండును సుదీర్ఘ కాల పాలించిన రెండవ ఎలిజబెత్ రాణి హైదరాబాద్ ఆతిథ్యానికి ముగ్దులైంది. ఇక్కడి సంస్కృతి, సాంప్రదాలకు ఫిదా అయిన ఆమె తన జీవితంలో హైదరాబాద్ నగరం ఎప్పటికి గుర్తుటుందని తెలిపింది. అతిథ్య రంగంలో అంతటి గుర్తింపును దక్కించుకున్న హైదరాబాద్‌కు వివిధ వ్యాపారాలు, వైద్య అససరాలు, టూరిస్టులుగా నిత్యం లక్ష మందికి పైగావస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇక్కడి చారిత్రక, పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు వచ్చే దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు ఎలాంటి లోటు రాకుండా అతిథ్యం అందిస్తూ తన బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకుంటోంది.



### ప్రపంచం మెచ్చిన గ్రీన్ సిటీ

ప్రపంచంలోని అనేక నగరాలతో పోటీ పడి హైదరాబాద్ నగరం వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు-2022 కైవసం చేసుకుంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ అవార్డుతో పాటు లివింగ్ గ్రీన్ ఫర్ ఎకనామిక్ రికవరి కేటగిరీలోను అత్యుత్తమ సిటీగా ఎంపికైంది. ఇంట ర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చర్ ప్రొడ్యూ సర్ సంస్థ ఆధ్వర్యంలో ఈ అవార్డును అందుకున్న ఏకైక ఇం డియా నగరంగా చరిత్ర సృష్టించింది. హైదరాబాద్ అంటే ఒకప్పుడు వివిధ రకాల పళ్ల తోటలకు నెలవు. బాగ్ అంటే ఉర్దూలో తోట అని అర్ధం. అంతటి అహ్లాదా న్ని, పచ్చదనానికి భాగ్యనగరం వందల ఏళ్లుగా ప్రతీథి. అయితే కాలక్రమంలో నగరం భారీగా విస్తరించడం, పాత కాలపు నాటి తోటలు, పచ్చదనం కొంత వరకు కనుమరుగు కావడంతో తెలంగాణ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అర్బన్ ఫారెస్ట్రీ పై ప్రత్యేక దృష్టి సారించింది. రోడ్ల మద్యలో మొక్కలు నాటడం, ఓఆర్ఆర్‌కు ఇరువైపులా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ఇప్పుడున్న పార్కులకు తోడు అనేక కొత్త పార్కులను ఏర్పాటు చేస్తోంది. నగరంలోని అనేక ప్రాంతాల్లో వేగంగా జరుగుతున్న అర్బన్ ఫారెస్టింగ్‌తో నగరం పచ్చదనానికి మారు పేరుగా వృద్ది చెందుతోంది.విద్యార్థుల తల్లిదండ్రులకు ఒకవైపు ఫీజుల భారం తీవ్రంగా వెంటాడుతోంది.

# గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

## సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య



**కోడంగల్ మార్చి11(జనం సాక్షి):** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య అన్నారు, కోడంగల్ లోని కాడా కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులతో కలిసి సిఐటీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి గత ఆరు ఏడు నెలల నుండి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు, గ్రామపంచాయతీ వర్కర్స్ ను వెంటనే పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలన్నారు, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, పిఎఫ్, ఈఎస్ఐ ,ప్రమాద బీమా గ్రామపంచాయతీ సిబ్బందికి కల్పించాలి అన్నారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి ఇందులో సుమారుగా 60 వేల మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు గా పనిచేస్తున్నారని గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటీ సరఫరా వీధిలైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనులు నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు, అత్యధికులు దళితులు బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం వీరికి నెలకు 9500 రూపాయలు ఇస్తారని ఏ ఒక్క నెల కూడా సమయం ప్రకారం వారికి వేతనాలు రాలేదన్నారు, గ్రామపంచాయతీలో ఒక్కరికి 9500 ఇస్తా ఉండగా అదే డబ్బుల్లో ఇద్దరి కార్మికులకు సరిపెడుతున్నారి ఇదెక్కడి న్యాయం ఒక కార్మికునికి 3,500 లేదా 4,500 ఇచ్చి సరి పెట్టడం సరికాదన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటీయు దౌల్తాబాద్ మండల అధ్యక్షులు కుర్మాని సాయిలు, దస్తప్ప, సుమిత్ర, వెంకటమ్మ, నారాయణ, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక ఫిల్టర్‌పై కేసు

## తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్

**తలకొండపల్లి మార్చి11(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామ శివారులోని వాగులో అక్రమంగా కృత్రిమ ఇసుకను తయారుచేసి అమ్ముతున్నారని తెలిసిన సమాచారం మేరకు రంగంలోకి దిగిన తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ ఉత్తర్వుల మేరకు పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా అక్రమ ఇసుక ఫిల్టర్ మరియు జెసిపి,ని,అక్కడున్న వ్యక్తి కేశంపేట మండలం చౌలపల్లి గ్రామానికి చెందిన గడికే ఆంజనేయులు,ను అదుపులోకి తీసుకొని విచారణ జరిపి జెసిపి,టాక్టరు ఇంజన్,20 టన్నుల ఇసుక,ప్రాపర్టీ మొత్తం ఇద్దరు పంచుల సమక్షంలో పోలీసులు వాటిని స్వాధీన పరుచుకొని పంచనమాపంచనామ నిర్వహించి కేసు నమోదు చేశామని తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మర్చి 11 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 22% పిఅర్సి ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివ రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, రవాణా, బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞత సోమవారం ఉమ్మడి మేడ్చల్ మండలం బస్సు డిపో ఎదురుగా వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు హరివర్ధన్, జిల్లా నియోజకవర్గం, మండలం, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోధుమకుంటలో వ్యక్తి దారుణ హత్య



**కీసర, మర్చి 11 (జనంసాక్షి) :** గోధుమకుంట గ్రామంలో ఆదివారం రాత్రి కోళ్ల ఫామ్‌లో హత్య.. కీసర పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గోధుమకుంటలోని ఓ కోళ్ల ఫామ్‌లో పని చేస్తున్న ఒడిశాలోని కందమని జిల్లాకు చెందిన బబ్లూ (26)ను, అదే గ్రామానికి చెందిన కభీచంద్ర ప్రధాన్ కత్తితో కడుపులో పొడిచాడు. గాయపడిన బబ్లూను స్థానికులు ఘట్కేసర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్ల వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# సీఎం నోట డిగ్రీ కళాశాల గురించి రాకపోవడం దుర్మార్గం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చు 11 (జనంసాక్షి) :** మేడ్చల్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సభలో సీఎం నోట డిగ్రీ కళాశాల గురించి రాకపోవడం దుర్మార్గం అన్ని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ అన్నారు. మేడ్చల్లో జిల్లా కేంద్రం మేడ్చల్ లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీనీ ఏర్పాటు చేయాలని, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నీ ఏర్పాటు చేయాలని, గత 2007వ సం"ల నుండి పోరాటం చేస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తే, మేడ్చల్, సుచిత్ర, అల్వాల్, శామీర్ పేట్, అలియాబాద్, తుర్కపల్లి, వంటిమామిడి, తుప్రాన్, కీసర, ఘట్కేసర్ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థిని, విద్యార్థులకు న్యాయం చేసినవారవుతారని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వలో అనేక పోరాటాలు చేసిన, డిగ్రీ కాలేజీ ఇవ్వలేకపోయారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నికల్లోనే మేడ్చల్ లో డిగ్రీ కాలేజి ఏర్పాటు చేస్తామని హామీని నిలబెట్టుకోని, ఈ విద్యా సంవత్సరం నుండి 2024-25 డిగ్రీ కాలేజీ ప్రారంభం అయ్యేటట్టు, అధికారులు పాలకులు వెంటనే స్పందించాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో లేని షామీర్ పేట్, కీసర, ఘట్కేసర్, మేడిపల్లి మండలాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు కిరణ్ కుమార్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ధ్రువపత్రాలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలి



**మోమిన్‌పేట మార్చి 11 (జనంసాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని కొత్త కోల్కుంద గ్రామానికి చెందిన మోముల రాములు మరణించినట్లు నకిలీ ద్రవ పత్రం సృష్టించి సక్సెషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. మా సొంత కాక పేరు గల సర్వే నంబర్ 16/ఇ . రెండు ఎకరాల 11 గుంటల భూమిని తపు డుఆధార్ కార్డు సృష్టించి మొముల నాగమణికి బదులుగా కొల్కుంద నాగమణి గా పేరు సృష్టించుకుని భూమిని సబ్ స్టేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకొని ఆ కాక పేరు మీద ఉన్న భూమిని మా కాక పేరు మీద నేఉంచాలని తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. తాసిల్దార్ ను వివరణ కోరగా నకిలీ మరణ ద్రోపత్రం సృష్టించిన వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి తెలిపారు.

# సురేష్ మృతి ప్రజా సైన్స్ ఉద్యమానికి తీరని లోటు

## మేడ్చల్ జిల్లా జన విజ్ఞాన వేదిక నాయకులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చు 11 (జనంసాక్షి) :** తెలంగాణ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఆరోగ్య సబ్ కమిటీ కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అనుమకొండ సురేష్ గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస, విడిచారని మేడ్చల్ జిల్లా జన విజ్ఞాన వేదిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పదేళ్లుగా జనవిజ్ఞాన వేదికలో రంగారెడ్డి జిల్లా బాధ్యులుగా, రాష్ట్ర సెక్రటేరియట్ బాధ్యులుగా, చాలా అంకిత భావంతో పనిచేశారు. సురేష్ మృతి ప్రజా సైన్స్ ఉద్యమానికి తీరని లోటు. వారి మృతి పట్ల జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అన్నారు. జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కమిటి అధ్యక్షులు టి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.బురాన్, కోశాధికారి జెనీషా, సీనియర్ నాయకులు ఎం.శ్రీనివాస్, పి.నాగరాజు, మల్లయ్యచారి, ఎం.డి.అందాలి, సోమయ్యచారి, దుర్గాచారి, శివప్రసాద్ తదితరులు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సురేష్ మృత దేహాన్ని తెల్లాపూర్ లోని వారి కుమార్తె నివాసానికి మై హెూం అంకుర విల్లా కు తరలించారు. అంత్యక్రియలు తెల్లాపూర్ లో మంగళవారం నిర్వహిస్తారు.


## ఓఆర్ఆర్ వద్ద నిర్లక్ష్య డ్రైవింగ్‌తో ప్రమాదం

### ఓ ఆర్ఆర్ వద్ద బొలెరో వాహనం కారును ఢీకొట్టడంతో ప్రయాణికులకు గాయాలు




**రాజేంద్రనగర్, మార్చి 11 (జనం సాక్షి) :** ఓ ఆర్ ఆర్ రోడ్డు వద్ద బొలెరో వాహనంతో నిర్లక్ష్యంగా, డ్రైవింగ్ చేసిన వ్యక్తి, మరో కారులో ప్రయాణికులతో ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టడంతో ఇరువురు గాయాల పాలయ్యారు. సోమవారం ఉదయం నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శేర్లింగంపల్లి పరిధిలోని మియాపూర్ బస్ డిపో దగ్గర నుండి మహమ్మద్ ఆసిఫ్ షిఫ్ట్ కార్ నెం టిఆర్ టిఎస్ 07యుసి5744 తో ఓ ఆర్ ఆర్ లో వెళుతుండగా, ఒక ప్రయాణికుడు అనిల్‌తో కలిసి గచ్చిబౌలి నుండి శంషాబాద్‌కు వెళ్లి మార్గమధ్యంలో నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్సింగ్ గ్రామం సమీపంలో ఉదయం 6:30 గంటల సమయంలో చేరుకోగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన బొలెరో వాహనం వ్యక్తి బిఆర్ నెం ఎపి39టివి8886 డ్రైవర్ తన వాహనాన్ని బిఆర్ టిఎస్ 07యుసి5744 కారును ఢీకొట్టాడు. దీంతో తండ్రి మహ్మద్ యూసుఫ్ ఛాతీపై రక్తస్రావంతో పాటు ప్రయాణీకుడు అనిల్ తల ఛాతీపై రక్తస్రావం జరిగింది. మహ్మద్ యూసుఫ్, అనిల్‌లను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో నార్సింగిలోని ఆరోన్ ఆసుపత్రికి తరలించారు. బొలెరో నడిపించిన వ్యక్తి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైనందున అతనిపై తగు చర్యలు తీసుకోవాలని నర్సింగ్ పీఎస్ లో ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## మీ సేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో



**యాచారం, మార్చి 11 (జనం సాక్షి) :** యాచారం మండలంలో గల మీసేవ కేంద్రాన్ని తహసిల్దార్ అయ్యప్ప సందర్శించడం జరిగింది. నిబంధనలకు అనుగుణంగా మీసేవ సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని మీ సేవ కేంద్రాన్ని నిబంధన మేరకు నిర్వహించాలని ఆదేశించారు.

## బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి భారీ చేరికలు



**శంకర్పల్లి మార్చి 11(జనంసాక్షి ) :** శంకర్పల్లి మండల మరియు మున్సిపాలిటీకి చెందిన సుమారు 200 మంది బి ఆర్ఎస్ నుండి బీజేపీలోకి చేరుతున్నందున బుల్కాపూర్ కాళీ మందిర్ నుండి శంకర్పల్లి డిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు బిజెపి కార్యకర్తలు నాయకులు ర్యాలీగా వెళ్లడం జరిగింది. అనంతరం డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి లక్ష మెజారిటీతో గెలవడం తథ్యమని అన్నారు.అంతేకాకుండా శాసనసభ ఎన్నికల్లో 2018లో ఐదువేల ఓట్లతో ఉన్న బిజెపిని 2023లో సుమారుగా 40 వేల ఓట్లతో చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు బిజెపిని ఆదరించారని పేర్కొన్నారు. అనంతరం బి ఆర్ ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, సంకేపల్లి సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్, సొసైటీ మెంబర్ వెంకటేష్ తదితరులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నర్ల ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బిర్లా సురేష్, మండల అధ్యక్షులు రాములు గౌడ్,ప్రభాకర్ రెడ్డి,ఏనుగు నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, భవానినందు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలు బడుగు బలహీన వర్గాల బాధ్యత తమదే..

### ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడండి..
### శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పిలుపు



**శేరిలింగంపల్లి, మార్చి 11 (జనంసాక్షి) :** పేద బడుగు బలహీన వర్గాలతో పాటు మైనార్టీ ప్రజలసంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని, నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తప్పకుండా తనపైనే ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు నరసింహారాజు నేతృత్వంలో దాదాపు 300 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జగదీశ్వర్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి, అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ సంక్షేమంపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ఇప్పటికే శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని, పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందన్నారు. గత పాలకుల హయాంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందని జగదీశ్వర్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన నిరుపేదలకు అందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని, శేరిలింగంపల్లి



నియోజకవర్గం పరిధిలోని ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, విశ్వనాథ, అఫ్జల్, గోపాల్ కృష్ణా, సత్యం నారాయణ, సూర్య, గౌస్, భాస్కర్, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డిని కలిసిన ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి



**తలకొండపల్లి మార్చి11(జనంసాక్షి) :** ఏఐసీసీ కార్యదర్శి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులుచల్లా వంశీ చంద్ రెడ్డి,ని కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా సోమవారం మహబూబ్ నగర్,లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ వంశీ చంద్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా అఖండ మెజారిటీతో విజయం సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి కిరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ




**శంకర్పల్లి మార్చి 11 (జనంసాక్షి ) :** శంకర్పల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం ఉపాధి హామీ పథకం పనుల పై 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత నేతృత్వంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుభాషిని విజిలెన్స్ అధికారి కొండయ్య శంకర్పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఏపీవో నాగభూషణం మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. 2022 23 సంవత్సరానికి సంబంధించి శంకర్పల్లి మండలంలో 26 గ్రామాలలో రెండు కోట్ల 12 లక్షల మేరకు 417 పనులు జరిగాయి. ఈనెల రెండవ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో జిల్లా సామాజిక తనిఖీ అధికారులు తనిఖీ నిర్వహించారు. కూలీలకు వంద రోజుల పని కల్పించడంతోపాటు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు.

## సంఘటితంగా ఉద్యమిస్తేనే.. మహిళలకు స్వేచ్ఛ

### సీపీఐఎంఎల్ మాస్ లైన్ సెంట్రల్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రమా




**జవహర్ నగర్, మార్చి 11, జనంసాక్షి :** సంఘటితంగా ఉద్యమిస్తేనే మహిళలకు స్వేచ్ఛా లభిస్తుందని, మతోన్మాద శక్తులతోదేశంలో నానాటికి మహిళలపై దాడులు పెరుగుతూనే ఉన్నాయని, ఉప్పెనలా కదిలి హక్కులు సాధించుకోవాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ సెంట్రల్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రమా పిలుపునిచ్చారు. జవహర్ నగర్ లోని ప్రగతినగర్ లో ప్రగతిశీల మహిళా సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు లక్ష్మిబాయి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామ్రేడ్ రమా హాజరై మాట్లాడుతూ మత విద్వేశాలు రెచ్చగొడుతూ అయోధ్య రామ మందిర నిర్మాణం అంటూ రాముడిపై రాజకీయం చేయడం తగదని, భారత దేశ ప్రజలు తెలివైన వారని రానున్న రోజుల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. పరిశ్రమల్లో పనిచేసే మహిళలు పోరాడి సాధించుకున్న రోజే అంతర్జాతీయ మహిళ దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. మహిళలు పనిచేసే చోట వేధింపులకు గురౌతున్నారని, పురుషులతో సమానంగా పనిచేస్తున్న మహిళలకు సమాన వేతనం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ, వరలక్ష్మి, జయమ్మ, రాజేశ్వరి, కనకమ్మ, మణెమ్మ, లక్ష్మి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**నాచారం (జనంసాక్షి) :** నాచారం డివిజన్లో కోటి 14 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. నాచారం విలేజ్లో ఇదివరకే జి ప్లస్ వన్ కొత్తగా నిర్మించిన వార్డు కార్యాలయం పై రెండు అదనపు ఫ్లోర్లు నిర్మాణానికి 54 లక్షల రూపాయలు , నాచారం ఓల్డ్ విలేజ్లో మిగిలిన భూగర్భ డ్రైనేజీ పనులకు 50 లక్షల రూపాయలతో, అలాగే రాఘవేంద్ర నగర్ లోని ఓపెన్ డ్రై న్ స్థానంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సంతోష్, డీజీఎం సతీష్ , కాప్రా సర్కిల్ ఈ.ఈ హరిలాల్, డి.ఈ రూప, ఏ.ఈ లింగారావు మరియు నాచారం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించాలి

- పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు
- జిల్లా కలెక్టర్ శశాంక



ఇబ్రహీంపట్నం, మార్చి11(జనం సాక్షి): 10వ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.సోమవారం రాజేందర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను సజావుగా, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 237 పరీక్ష కేంద్రాల్లో 50,946 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచేందుకు 37 పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మొబైల్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశా వర్కర్ ఏఎన్ఎంలను, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదే విధంగా ఫర్నిచర్, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా ఉదయం గంట ముందు బస్సులు నడపాలని, పరీక్ష రాసిన తర్వాత ఇండ్లకు చేరుకునేలా బస్సులు నడపాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని అన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్వెజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు చూడాలని, బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మహిళా కానిస్టేబుల్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి అని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి,డిఆర్ఓ సంగీత,జిల్లా విద్యా శాఖ అధికారి సుశీందర్ రావు, పోలీసు అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం

**కాంగ్రెస్ నాయకులు కల్వ సుజాత, నందారం ప్రశాంత్ గుప్తా**

కాప్రా, మార్చి 11 (జనం సాక్షి) అన్ని దానాలలో అన్నదానం మహాదానమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రదినిది కల్వ సుజాత గుప్త, కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ గుప్త అన్నారు. ఆదివారం ఈసీఐఎల్ చౌరస్తాలోని సాయిబాబా మందిరంలో వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో అమావాస్య ను పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రదినిది కల్వ సుజాత గుప్త, కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ గుప్త హాజరయ్యారు. మొదట సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేసిఅనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. కుషాయిగూడకు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మకు ఈనెల పించిని 1,000 రూపాయలు అందజేశారు. నిర్వాహకులు అతిధులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అన్ని దానాలలో అన్నదానం మహాదానం అని అన్నారు, వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్ సామల

మేడిపల్లి మార్చి 11 (జనం సాక్షి): బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి మూడో డివిజన్లోని చెంగిచెర్ల ప్రధాన రహదారిలో తొమ్మిది లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్తో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించుకున్న లక్ష్యాలను త్వరలోనే గమ్యానికి చేరుకునే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగ బ్రహ్మన్న గౌడ్ చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, యువజన విభాగ నాయకులు మోతే రాజు, శ్రీకాంత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు..



# మంచినీటి సమస్యపై అధికారులతో చైర్మన్ సమీక్ష సమావేశం

రాజేంద్రనగర్, మార్చి 11 (జనం సాక్షి) తాగునీటి సమస్యను సమస్యను పరిష్కరించాలని మణికొండ మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ హెచ్ఎండబ్ల్యూఎస్ మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మున్సిపాలిటీ లో ఎక్కడ కూడా త్రాగునీటి కి ఇబ్బంది రాకుండా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్విరామంగా తాగునీటి సరఫరా చేయాలి అని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు కమీషనర్ ప్రదీప్ కుమార్, డిఈ దివ్య జ్యోతి ,ఎఈ సాయి మౌనిక, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు జీఎం రవీందర్ రెడ్డి ,డిజీఎం శ్రీ నారాయణ ,మేనేజర్ స్ఫూర్తి రెడ్డి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా బీజేపీ రూరల్ ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా సుధాకర్ నాయక్



శామీర్ పేట్ మార్చి 11 (జనంసాక్షి ): మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ ఎస్టీ మోర్చ అధ్యక్షులుగా కె.సుధాకర్ నాయక్ నియామక పత్రం ను జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి. విక్రమ్ రెడ్డి అందజేశారు.మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ ఎస్టీ మోర్చ అధ్యక్షులుగా కె.సుధాకర్ నాయక్ లింగాపూర్ తండా నియమితులయ్యారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని లింగాపూర్ తండ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, గతంలో బిజెపిలో, ఎస్టీమోర్చలో పలు పదవులు నిర్వహిం చిన కె. సుధాకర్ నాయక్ ను జిల్లా బిజెపి ఎస్టీమోర్చ అధ్యక్షులుగా మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి. విక్రమ్ రెడ్డి ఆయనను నియమించారు. జిల్లాలో బిజెపి బలోపేతానికి, ఎస్టీమోర్చను మరింత పటిష్టపర్చటానికి జిల్లా ఎస్టీమోర్చ అధ్యక్షులుగా సుధాకర్నాయక్ ను నియమించినట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు పి. విక్రమ్ రెడ్డి తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సంద్భర్భంగా మల్కాజ్గిరి ఎంపి బిజెపి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ గెలుపునకు కృషి చేయ్యా లని ఆయన సూచించారు. జిల్లా ఎస్టీమోర్చ అధ్యక్షులుగా నియమితులైన సుధాకర్ నాయక్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, మాజీ వైస్ఎంపిపి హృదయ్ కుమార్ , పార్టీ నాయకులు జగన్ గౌడ్, నరేందర్ గౌడ్, కైర యాదగిరి, శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొని కె.సుధాకర్నాయక్ ను అభినం దించారు. ఈ సందర్బంగ మేడ్చల్ జిల్లా బిజెపి ఎస్టీమోర్చ నూతన అధ్యక్షులుగా నియమితులైన కె. సుధాకర్ నాయక్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్ష బాధ్యత అప్పగించినందుకు జిల్లా బిజెపి అధ్యక్షులు పి. విక్రమ్ రెడ్డి కి దన్యవాదాలు తెలిపారు. బిజెపి పటిష్టతకు, ఎస్టీమోర్చ బలోపేతంకు అందరి నాయకుల సహకారంతో కలిసి పనిచేస్తానని కె.సుధాకర్నాయక్ పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన



మల్కాజిగిరి, మార్చి11(జనం సాక్షి) విద్యార్థులందరు నిర్ణీత వయసు వచ్చాక,లైసెన్సు పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలని మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ శివశంకర్ గౌడ్ విద్యార్థులకు సూచిం చారు. సోమవారం మౌలాలిలోని సెంట్ జాన్జెస్ స్కూల్ లో ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.మైనర్లు వాహనం నడిపితే వారి ప్రాణాలకే కాక ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమని, మైనర్లు వాహనం నడిపి పట్టుపడితే వారితోపాటు వాహన యజమానిపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ట్రిపుల్ రైడింగ్,మొబైల్ డ్రైవింగ్,ఆపోజిట్ డ్రైవింగ్,స్పీడ్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవింగ్ మొదలగు ట్రాఫిక్ ఉల్లంఘనల గురించి వాటి వల్ల కలిగే దుష్ఫలితాల గురించి విద్యార్థులకు వివరించారు. రోడ్డుపైన నడిచేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,జీబ్రా క్రాసింగ్ లైన్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, ట్రాఫిక్ సైనేజస్ గురించి వారికి వివరించడం జరిగింది. విద్యార్థులు స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు ,దిగేటప్పుడు పూర్తి ఆగిన తర్వాతనే చేయాలని, బస్సులో ప్రయాణిం చేటప్పుడు చేతులు,తల కిటికీ అద్దాల బయట పెట్టవద్దని, బస్సు ముందు నుండి కానీ, వెనక నుండి కానీ దాటేటప్పుడు దూరంగా వెళ్లి దాటలని, చిన్న పిల్లలను బస్సు వద్దకు రాకుండా చూడాలని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ శివ శంకర్ గౌడ్, హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీ చింతా హరనాథ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఏఎస్ఐ రమేష్ కుమార్, కానిస్టేబుల్స్ రాజేష్, రంజిత్, కిరణ్ పాల్గొన్నారు.



## మంచిరేవుల్లో మాజీ ఎంపీ పూజలు

**రాజేంద్రనగర్, మార్చి 11(జనం సాక్షి)**

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల మచిలీశ్వర స్వామి దేవాలయంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు జరిపించిన మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బలవంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి , బన్నీ రెడ్డి, శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఏఎస్ రావు నగర్ కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**కాప్రా, మార్చి 11 (జనం సాక్షి)**

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. కాప్రా కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో హస్తం పార్టీ చెంతకు చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డిలు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు. కార్యక్రమంలో రాఘవ రెడ్డి, సీత రామ్ రెడ్డి, అల్లూరియ్య, పెద్ది శ్రీనివాస్ గుప్తా, పాకాల రాజు, వెంకటేశ్వర్ రెడ్డి, పెద్ది నాగరాజ్ గుప్తా, బల్ రెడ్డి, గాధం ప్రసాద్, భవాని తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై గాయత్రీ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

**ఎల్బీనగర్, మార్చి 11 (జనం సాక్షి)**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు డివిజన్లోని గాయత్రి నగర్‌లో పర్యటించి కాలనీ వాసుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజ్, సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీ వాసులకు ఇబ్బందికరంగా మారిందని కార్పోరేటర్‌కి వినతి పత్రం ఇవ్వడంతో సానుకూలంగా స్పందించిన కార్పోరేటర్ వీలైనంత త్వరగా అధికారులతో సమీక్షించి దశలవారీగా గాయత్రి నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు విక్రమ్ కుమార్,సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, వెంకటయ్య ,జంగారెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

### మేడ్చల్ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్

**శామీర్ పేట్ మార్చి 11 (జనం సాక్షి ):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోట మేడ్చల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురించి రాకపోవడం దుర్మార్గమని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చెయ్యాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మేడ్చల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నీ ఏర్పాటు చేయ్యాలని గత 2007వ సంవత్సరంల నుండి పోరాటం చేస్తున్నామని అయినా ఇప్పటి వరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని ఏర్పాటు చెయ్యక పోవడం చాలా దారుణం అన్నారు. మేడ్చల్ మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రవేట్ కాలేజీల్లో ప్రతి సం,, దాదాపు 3500 మందికి పైగా ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు విద్యను పూర్తి చేసుకొని,ఉన్నత చదువులకై ప్రవేటు కాలేజీలో చదవలేక కంపెనీలలో,



హోటల్లో పనులకు వెళ్తున్నారన్నారు. అమ్మాయిలను పట్టణానికి పంపించలేక పెళ్ళిలు చేసి వారి బంగారు భవిషత్ నీ మొగ్గలోనే తుంచేస్తున్నరు. నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు అనే విషయన్ని దుష్టిలో పెట్టుకొని వెంటనే మేడ్చల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తే మేడ్చల్, సుచిత్ర, అల్వాల్, శామీర్పేట్, అలియాబాద్, తుర్కపల్లి, వంటిమామిడి కోకోండా, తుప్రాన్, కీసర, ఘట్కేసర్ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థిని,విద్యార్థులకు న్యాయం చేసిన వారు అయితారని ప్రభుత్వానికి తెలియ జేశారు. మొన్నటి కాంగ్రెస్ సభలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళా శాల గురించి మాట్లాడతారేమో అని విద్యార్థులు వేయికళ్లతో ఎదురు చూశారు. డిగ్రీ కాలేజీ విషయం మాట్లాడకపోయేసరికి విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఎన్నిసార్లు పోరాటాలు చేసిన పాలకులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో అనేక పోరాటాలు చేసిన డిగ్రీ కాలేజీ ఇవ్వలేకపోయారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నికల్లోనే మేడ్చల్లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు. ఆ హామీని నిలబెట్టుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు. మేడ్చల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఈ అకాడమీకేర్ 2024-2025 సంవత్సరంలో డిగ్రీ కాలేజీ ప్రారంభం అయ్యేటట్టు అధికారులు పాలకులు వెంటనే స్పందించాలని హెచ్చరించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ లు డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాన్ని రూ పొందిస్తామని ఈ సందర్భంగా పాలకులకు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్య దర్శిలు ముఖ్య కిరణ్ కుమార్, కట్టకూరి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా నమో డ్రోన్ దీదీ

### అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**

మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం మాణిక్యమ్మ గూడ గ్రామంలో నిర్వహించిన లినమో డ్రోన్ దీదీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు మాట్లాడుతూ మోడీ ప్రధాని అయిన తర్వాత రైతుల కోసం అనేక రకాల కొత్త పథకాలు తీసుకొచ్చారు దానిలో భాగంగా ఈరోజు నిర్వహించిన నమో డ్రోన్ దీదీ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా 1,000 డ్రోన్ లను ఉచితంగా మహిళా రైతులకు అందించడం జరిగిందని తెలిపారు.. దీని యొక్క ఉద్దేశం మహిళాలో స్వయం ప్రతిపత్తి కల్పించడం, మహిళలను చైతన్యవంతం చేయడం కోసం ఈ కార్య క్రమం చేయడం జరుగుతుందని అంతే కాదు దీని యొక్క లక్ష్యం దేశంలో ఉన్న ఒక కోటి మంది రైతులకు అందించడమే నరేంద్ర మోడీ ప్రభుత్వం లక్ష్యం అని చెప్పారు, ఈ డ్రోన్ ల ద్వారా ఎరువుల వితరాణ సులభం గా ఉంటుంది



సమయం కూడా తక్కువగా అవుతుంది అని చెప్పారు. అనంతరం డ్రోన్ నేర్చుకున్న మహిళలకు ఉచిత డ్రోన్ లను సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్య క్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచి చంద్రయ్య గౌడ్, ఎంపీటీసీ అనిత నాయక్, కోరమండల్, ఇఫ్కో, పిపిఎఫ కంపెనీ యాజమాన్యలు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్‌ను వెంటనే తెరిపించాలి

### సిఐటియు మండల కార్యదర్శి కిష్టప్ప

**శామీర్ పేట్ మార్చి 11 (జనం సాక్షి)**




కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ ను వెంటనే తెరిపించాలని శామీర్ పేట్ సిఐటియు మండల కార్య దర్శి కిష్టప్ప అన్నారు. సోమవారం శామీర్ పేట్‌లోని బంద్ చేసిన ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ ను వెంటనే తెరి పించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కిష్టప్ప మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రెండు సంవత్సరాలనుండి ఈఎస్ఐ శామీర్ పేట్‌లో ఉన్న డిస్పెన్సరీ హాస్పిటల్ కు కిరాయి కట్టక పోవడంతో బిల్డింగ్ యజమాని తాళం వేశారని దానిని తొలగించి కార్మికులకు న్యాయం చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఆంజనేయులు, నర్సిహ్మా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌ను కలిసిన చర్లపల్లి డివిజన్ నాయకులు

**కాప్రా, మార్చి 11 (జనం సాక్షి)**

మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఈటెల రాజేందర్ నివాసంలో సోమవారం ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ బిజెపి నా యకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి రాజేందర్ మా ట్లాడుతూ.. క్రమశిక్షణ, నిబద్ధతతో కలిసికట్టుగా పనిచేసి మల్కా జ్గిరి స్థానాన్ని గెలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు కొమ్ము నర్సింగ్ రావు, ఇస్లావత్ హరి నాయక్, సహదేవ్ గౌడ్, అప్పినాయి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

ఎంపిపి కొప్పు సుకన్య



**యాచారం, మార్చ్11(జనంసాక్షి) :** యాచారం మండల కేంద్రంలో ఎంపీపీ కొప్పు సుకన్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు సమయానికి ఎంపీటీసీలు ఎవరు హాజరు కాకపోవడంతో గంట ఆలస్యంగా సమావేశం జరిగింది. ఆయా శాఖల అధికారులు తమ అభివృద్ధి నివేదికలను సభలో చదివి వినిపించారు. ఎండలు తీవ్రమవుతున్న దృశ్య త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలను సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామాల్లో కోతుల బెడదను అరికట్టాలని పరీక్షల సమయాల్లో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ, ఎంపీటీసీలు,ఎంపీడీఓ నరేందర్ రెడ్డి,ఎంపీవో ఉమారాని, నయుబ్ తాసిల్దార్ కీర్తి సాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**కాప్రా, మార్చి 11 (జనంసాక్షి) :** భారతీయ జనతా యువమోర్చా మేడ్చల్ అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ నియోజకవర్గ అమాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ తన సత్తా చాటుతుందన్నారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో జ్యూస్ నింపారు, రానున్న ఎన్నికలకు కార్యకర్తలందరూ సిద్ధమవ్వాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలద సమయస్ఫూర్తితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము నర్సింగ్ రావు, మచ్చ లక్ష్మణ్ గౌడ్, నాదం, చల్ల ప్రభాకర్, నాగమణి, సురేందర్ గౌడ్, ఇస్లావత్ హరినాయక్, సహదేవ్ గౌడ్, అప్పినాయి, రమేష్ చౌదరి, రాంబాబు, అంజి, అనిల్, బోల్ల శ్రీనివాస్, గణేష్ గౌడ్, నందు, వెంకులు, వివేక్, వెంకటేష్, కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో జిహెచ్ఎంసివ్యాప్తంగా మొత్తం 334 విన్నపాలు

**హైదరాబాద్ సిటీ, మార్చి 11(జనంసాక్షి):** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 334 విన్నపాలు వచ్చాయి. హెడ్ ఆఫీస్ లో 257 , జోనల్ లో మొత్తం 77, చార్మినార్ జోన్ లో 1, సికింద్రాబాద్ జోన్ 5, కూకట్ పల్లి జోన్ 42, శేరిలింగంపల్లి పల్లి లో 17, ఖైరతాబాద్ జోన్ లో 5, ఎల్ బి నగర్ జోన్ లో 7 విన్నపాలు వచ్చాయి. ఈ విన్నపాలను సకాలంలో పరిష్కారం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారు.ఈ ప్రజావాణిలో ఈ ఎన్ సి జియా ఉద్దీన్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, గీతా మాధురి, సత్యనారాయణ, యాదగిరిరావు, జయరాజ్ కెన్నడి, సిపిపి రాజేంద్రప్రసాద్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ ఎంటమాలజి డా రాంబాబు, హౌసింగ్ ఎస్ఈ విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ సర్వే నెంబరు 44 పరిధి అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టండి

### 'జనంకోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్

**శేరిలింగంపల్లి, మార్చి 11 (జనంసాక్షి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాతకూడా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వేలకోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి అక్రమార్కుల చెరలో చిక్కి అన్యాక్రాంతమైపోతుందని... దశాబ్దాలుగా ఈ దాష్టీకం కొనసాగుతున్నా...వేలకోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా... ఇక్కడి అధికారులు నిశ్శబ్దంగా ఉండడం ఎంతవరకు సమంజసమని, బహుశా భారతదేశంలోనే మరే రాష్ట్రంలో ఈ స్థాయి భూకబ్జాలు ఉండవంటే అతిశయోక్తి కాదని జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డిఆరోపించారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధి సర్వేనెంబర్ 44 లో గత కొంతకాలంగా ప్రభుత్వ భూములపై కబ్జారాయుళ్లు ముప్పేట దాడిచేసి అందిన కాడికి భూమిని ప్లాట్లుగా మలిచి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్న విషయాలను ఆధారాలతో సహా సోమవారం శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్ కు కసిరెడ్డి నివేదించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో



ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఒక కీలక సమస్యగా పరిణమించిన శేరిలింగంపల్లి నియోజక వర్గం భూకబ్జాల వ్యవహారం రెవెన్యూ అధికారుల ఉదాసీన వైఖరితో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారి అధికారులు అందిస్తున్న అండదండలతో కబ్జాదారులు రాత్రికి రాత్రి కోట్లకు పడగలెత్తి సమాజంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతున్నారని... అలాంటి దళారులకు ఫలితానికి ఎంత మేర అధికారులకు గిట్టుబాటు అవుతుందో తమకు చెబితే ఇకనుండి ప్రభుత్వ భూముల పరిరక్షణకోరుతూ తాము డిప్యూటీ కలెక్టర్ కు ఫిర్యాదు చేయబోమని కసిరెడ్డి ఎద్దేవా చేశారు. భవిష్యత్తు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇది అత్యంత అవసరమైన కార్యాచరణగా కసిరెడ్డి భాస్కర్ రెడ్డి అభివర్ణించారు. మియాపూర్ సర్వే నెంబర్ 44 లో నెలకొని ఉన్న కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములపై కన్నేసిన కొంతమంది దళారులు దాదాపు రెండు ఎకరాల స్థలాన్ని యదేచ్ఛగా కబ్జాచేసి ఇష్టానుసారంగా ప్లాట్లుగా మలిచి అమ్మి వేయడానికి సిద్ధపడుతుంటే అక్రమ కబ్జాలను అడ్డుకొని వారిపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులను నమోదు చేయాల్సిన అధికారులు దానికి భిన్నంగా తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా కోట్లాది రూపాయలను దండుకొని అవినీతి భూములకు అక్రమ మార్గంలో తోడ్పాటునందిస్తుండడం శోచనీయమన్నారు.



సర్వేనెంబర్ 44 లో ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలుకూడా పూర్తిగా అక్రమమేనని, దౌర్జన్యంగా నిర్మిస్తున్న సదరు కట్టడాలపై పూర్తి ఆధారాలతో కూడిన ఫిర్యాదులను శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్ కు అందజేసిన దరిమిలా ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. భూముల కబ్జాలను యుద్ధ ప్రాతిపదికన అరికట్టి సంరక్షించాలని శేరిలింగంపల్లి తహసీల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సమగ్రమైన ఆధారాలతో కూడిన పూర్తి నివేదికను అధికారులకు అందజేయడం జరిగిందని, బాధ్యతాయుతంగా ముందుకు వచ్చి చర్యలు తీసుకోనిపక్షంలో సుప్రీంకోర్టు, లోకాయుక్త దృష్టికి తీసుకెళ్తామని 'జనంకోసం' కసిరెడ్డి హెచ్చరించారు.

# సమాచారం ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించడంలో మతలబేంటీ..?

### హిందూ ఉత్సవాలను రాజకీయం చేయొద్దు

### ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, బీజేపీ ఇంచార్జ్ రజనీకాంత్

**తాండూరు మార్చి11(జనంసాక్షి)** గోశాలలో సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించడంలో మతలబు ఎమిటని, ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, బీజేపీ తాండూరు నియోజకవర్గ ఇంచార్జ్ రజనీ కాంత్, యువనాయకులు అంతారం కిరణ్ లు ప్రశ్నించారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడారు. 2014-15 ఏడాదిలో అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ వెంకటయ్య ఆధ్వర్యంలో తాండూరులో గోశాలను ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. ఇందులో 238 మంది జీవితకాల సభ్యత్వం కలిగిన సభ్యులు ఉన్నారని వెల్లడించారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన ఉందని తెలిపారు. అయితే తాజాగా గోశాల సేవా సమితి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, దీనిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించడంలో మతలబు ఏంటని ప్రశ్నించారు. జీవితకాల సభ్యులకు కనీసం సమాచారం ఇవ్వకుండా ఏకగ్రీవంగా ఎన్నికలను నిర్వహించుకున్నామని ప్రకటించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలకు గోశాలను వాడుకుంటున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఏకగ్రీవ ఎన్నికలు చెల్లవని, ఎన్నుకోబడిన సభ్యులు తమ పదవులకు



రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమని హెచ్చరించారు.ప్రతి హిందూ ఉత్సవాలను రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో శివాజీ జయంతి ఉత్సవాలను రాజకీయం చేశారని, తాజాగా గోశాలను కూడా రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా సాగుతున్న సంస్థలను రాజకీయం చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఇలాంటి పరిణామాలు హిందూ జాతికి..హిందూ సంస్థలకు ప్రమాదం పొంచి ఉందని అభిప్రాయ పడ్డారు. హిందూవులకు జరిగే అన్యాయాలను చూస్తూ ఊరుకోబొమని హెచ్చరించారు.



### జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ సిటీ, మార్చి11(జనంసాక్షి):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వేడుకలు జరిగాయి.మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కేక్ కట్ చేసి 15 మంది శానిటేషన్ కార్మికులకు సన్మానం చేశారు. ఆ తర్వాత శానిటేషన్ కార్మికులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..అన్ని రంగాల్లో మహిళలు మగవారి కంటే ముందంజలో ఉన్నారని, మహిళా సాధికారతకు జిహెచ్ఎంసి నిదర్శనమన్నారు. సావిత్రిబాయి పూలే, ఫాతిమా, ఇందిరాగాంధీ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు చైతన్యవంతం కావాలని మేయర్ పేర్కొన్నారు.ఈ వేడుకల్లో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,కమిషనర్ రోనాల్డ్ రోస్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, గీతా మాధురి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీలో ఎన్ఎంటిఎన్ ప్రారంభోత్సవం

**సిటీబ్యూరో (జనంసాక్షి) :** గాంధీ మెడికల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వారి అద్వర్యంలో నేషనల్ మిడ్‌వైఫరీ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మినిస్ట్రీ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన 14 నేషనల్ మిడ్‌వైఫరీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లలో మన రాష్ట్రానికి రెండు ఉండటం.. అదీ ప్రభుత్వ



నర్సింగ్ కాలేజీలో ఒకటి, ఫెర్నాండేజ్‌కి ఒకటి వుండటం తెలంగాణకు గర్వకారణమన్నారు. దూర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సంరక్షణ సవాళ్లలో నిపుణులు, శిక్షణ పొందిన సిబ్బంది కొరతమాత్రమే కాకుండా అధిక సంఖ్యలో సిజేరియన్ ప్రసవాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. 83శాతం ప్రసూతి మరణాలు, నవజాత శిశువుల మరణాలను మిడ్‌వైఫరీ ద్వారా నివారించవచ్చని చేపారు. ఇది మన రాష్ట్రానికే లాభదాయకమే కాకుండా ఇతర రాష్ట్రాల వారికి కూడా అందుబాటులో ఉండి దేశ లక్ష్యాలను చేరుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా జెడ్.చొంగ్తు, మెడికల్ డైరెక్టర్ డా.ఎన్.వాణి, డా.రవీందర్ నాయక్, వైద్య విధాన పరిషత్ డా.జె.అజయ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.






**ముషీరాబాద్‌లోని స్కై ఫౌండేషన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై సంజీవకుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ పావని తదితరులు పాల్గొన్నారు.**



## మేడ్చల్ జిల్లా ప్రజావాణికి 77 అర్జీలు

### డిఆర్ఓ హరిప్రియ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మర్చి 11 (జనంసాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయము లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 77అర్జీలను డిఆర్ఓ హరిప్రియ స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప సమ్మేళనం విజయవంతం చేద్దాం

### భాజపా జిల్లా అధికార ప్రతినిధి జుంటిపల్లి వెంకట్



**తాండూరు మార్చి 11(జనంసాక్షి) :** బూత్ అపై స్థాయి నాయకులుకలిసి విజయ సంకల్ప సమ్మేళనం విజయవంతం చేసుకుందామని భాజపా జిల్లా అధికార ప్రతినిధి జుంటిపల్లి వెంకట్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బూత్ అధ్యక్షా కార్యదర్శుల మరియు శక్తి కేంద్రాల ఇంచార్జులతో మండల ఇంచర్జులతో ఆ పై స్థాయి నాయకుల తో జరిగే విజయ సంకల్ప సమ్మేళనం నీ జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17పార్లమెంట్ ఎంపీ లను గెలిపించుకోవాడానికి దిశ నిర్దేశం చెయ్యడానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇచ్చే సందేశాన్ని మనసారా విని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. బూత్ మరియు శక్తి కేంద్రాల లలో గట్టిగా పనిచేస్తూ ఒక్కో బూత్ లో 370 ఓట్లను సాధించాలి అని పార్టీ ఇచ్చే వ్యూహం నీ అనుసరిస్తూ ప్రతిదినమూ ప్రజలతో మమేకమై కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయిలో కూడా అంతే గట్టిగా పనిచేస్తూ ఒక్కో బూత్ లో కనీసం 370 ఓట్లను సాధించాలి అనే సంకల్పం నీ తీసుకొని భాద్యతగా ముందుకు వెళ్లాలన్నారు.

## ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలను సోదర భావంతో జరుపుకోవాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు మార్చి 11(జనంసాక్షి)** రానున్న రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరులు సోదర భావంతో జరుపుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూర్ పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంజాన్ పండుగ ఏర్పాట్ల పై పలు శాఖల అధికారులతో మరియు ముస్లిం సోదరులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజులపాటు ముస్లిం సోదరులు కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టే సందర్భంగా వారికి ఎలాంటి లోటు రాకుండా జాగ్రత్తలు వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా త్రాగు నీరు , విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.మున్సిపల్ కార్మికులు మసీదల దగ్గర ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ముస్లిం సోదరులు అందరూ స్నేహ భావంతో పండుగ జరుపుకోవాలని ముందుస్తుగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మరియు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పోలిస్ శాఖ, విద్యుత్ శాఖ,తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రంజాన్ మాస ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మేయర్ జక్క



**మేడిపల్లి (జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ ముస్లిం సోదరి సోదరమణులకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తి శ్రద్ధలతో పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతిదినం రోజా (ఉపవాసాలు) తరావి,నమాజ్లతో ముస్లిం ప్రజలందరు విజయవంతంగా పూర్తిచేసుకోవాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్‌లో ప్రతి ఒక్క కార్యకర్తకూ గుర్తింపు

### కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ మార్చి 11 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన ఎర్రోళ్ల విష్ణు ఆధ్వర్యంలో దాదాపు 200 మంది యువకులు హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హనుమంత రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం దోపిడికి గురైందన్నారు. రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల లోపే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడానికి కృషి చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, కొలను రాజశేఖర్ రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఇప్పుడు మోడీ మేనియా



**కాప్రా, మార్చి 11 (జనంసాక్షి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను సోమవారం ఆయన నివాసంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గిరిజన మోర్చా నాయకుడు ఇస్లావత్ హరినాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఈటెల రాజేందర్ ను గెలిపించుకుంటామని తెలియజేశారు. దేశంలో ఇప్పుడు మోది మేనియా నడుస్తుందన్నారు. బిజెపికి 400 పైచిలుకు లోక్సభ స్థానాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. భారతదేశంలో అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.